'పది' పరీక్షలకు అడుగులు

మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ ఎగ్జామ్స్

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 226 పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- హాజరుకానున్న 40,372 మంది విద్యార్థులు
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలకు అభ్యసన దీపికలు అందజేసిన విద్యాశాఖ

రామగిరి, జనవరి 10 : పదో తరగతి పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు ఎగ్జామ్స్ నిర్వహించేందుకు ఇప్పటికే విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. కొన్ని స్కూళ్లు ఇప్పటికే సిలబస్‌ను పూర్తి చేయగా మరికొన్ని చివరి దశలో ఉన్నాయి. ఉత్తమ ఫలితాల కోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు డీసీఈబీ ఆధ్వర్యంలో నిపుణులతో తయారు చేసిన అభ్యసన దీపికలను అందించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలకు 40,372 మంది విద్యార్థులు హాజరవుతుండగా 226 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసే దిశగా అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి విద్యాశాఖకు పంపించారు. ఆమోదం రాగానే పరీక్షల నిర్వహణకు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలతోపాటు సర్వం సిద్ధం చేయనున్నారు.

ఇప్పటికే ఫీజు చెల్లింపు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలకు 40,372 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. ఇందులో నల్లగొండ జిల్లాలో 19,299 మంది, సూర్యాపేట జిల్లాలో 11,944, యాదాద్రి భువనగిరి జిల్లాలో 9,129 మంది ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 459, సూర్యాపేట జిల్లాలో 344, యాదాద్రి భువనగిరి జిల్లాలో 294 పాఠశాలలు ఉన్నాయి. ఇప్పటికే విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజులు చెల్లించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నల్లగొండ జిల్లాలో 110, సూర్యాపేటలో 67, యాదాద్రిలో 49 పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు అభ్యసన కరదీపికలు

విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో విద్యాశాఖ డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామ్ బోర్డు(డీసీఈబీ) ఆధ్వర్యంలో సబ్జెక్టు నిపుణులతో కలిసి అభ్యసన కరదీపికలు తయారు చేసి ముద్రించింది. ఇప్పటికే వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. వీటితోపాటు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేస్తున్నారు. ఈ పర్యాయం ఫలితాల్లో జిల్లాకు రాష్ట్రంలో మెరుగైన స్థానం దక్కేలా కృషి చేస్తున్నారు.

పరీక్ష కాలం.. కాలక్షేపం వద్దు

పదో తరగతి విద్యార్థులకు అత్యంత కీలకమైన సమయం ఇది. ప్రణాళిక ప్రకారం చదువాలని, ఒత్తిడికి గురికాకుండా ముందడుగు వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సమయ పాలన ముఖ్యమని, కాలక్షేపానికి తావివ్వకూడని హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలతో గడుపం, కబుర్లు, షికార్లు, బైక్ రైడింగ్‌లు, సినిమాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. తల్లిదండ్రులు కూడా ఇంట్లో చదువుకునే వాతావరణం కల్పించాలని సూచిస్తున్నారు. రాత్రి సమయంలో బలవంతంగా చదువడం వల్ల మెదడుకు చేరకపోగా అనారోగ్యానికి దారితీస్తుందని, అందుకే రాత్రి 11గంటల తరువాత చదువడం మంచిది కాదని చెబుతున్నారు. ప్రణాళికాయుతంగా చదివితే పరీక్షల్లో విజయం సాధించడం సులభమవుతుందని అంటున్నారు.

అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

మోత్కూరు : మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, జనవరి 10 : తమ ప్రభుత్వం జవాబుదారీతనంతో పారదర్శకంగా పని చేస్తున్నదని, అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయిస్తుందని, ఆ నిధులతో గ్రామాల్లో రహదారులు, తాగునీటితోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని సూచించారు. తొమ్మిది మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓ ఒక్కరే ఉండటం, సరైన సమాచారం లేకుండా మండల సభకు హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈఓతో ఫోన్‌లో మాట్లాడి మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు రెగ్యులర్ ఎంఈఓల నియామకం చేయాలన్నారు. అంగన్‌వాడీ పాఠశాలల పనితీరును మెరుగుపర్చేందుకు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సీడీపీఓ ఝాన్సీని ఆదేశించారు. మోత్కూరు పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం ఐకేపీ, వ్యవసాయ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల, మిషన్ భగీరథ, హార్టికల్చర్, రెవెన్యూ శాఖలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఎంపీపీ రచ్చ కల్పన అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తాసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎంపీడీఓ కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే మందుల సమేలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాలిగామ రామ్మోహన్‌రావు, ధర్మారపు వెంకటయ్య, గౌరవాధ్యక్షుడు మంద సోమరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

అడ్డగూడూరు : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అంతకుముందు గట్టుసింగారం గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రామీణ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఎంపీపీ దర్శనాల అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ చంద్రమౌళి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

- నాబార్డు సీజీఎం సుశీల

బొమ్మలరామారం, జనవరి 10 : రైతులు పంటల సాగులో అధిక దిగుబడి సాధించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని నాబార్డు తెలంగాణ ప్రాంతీయ చీఫ్ జనరల్ మేనేజర్ చింతల సుశీల అన్నారు. మండలంలోని సోలిపేట గ్రామంలో ధీశాలీ రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, నాబార్డు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ రంగంలో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయంలో ఉపయోగించే యంత్ర పరికరాలకు, పెట్టుబడులకు నాబార్డు రుణాలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. మహిళా రైతులు సంఘంగా ఏర్పడి ఆర్థికంగా ప్రగతిని సాధిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండటాన్ని ఆమె అభినందించారు. కార్యక్రమంలో గ్రామీణ మహిళా మండలాధ్యక్షురాలు విజయలక్ష్మి, జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్త మధుబాబు, నాబార్డు జిల్లా అధికారి శ్రీవినయ్, ధీశాలీ రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షురాలు సుజాత, సీఈఓ హరిలాల్‌నాయక్, మహిళా రైతులు పాల్గొన్నారు.

మహిళా రైతుల సమావేశంలో మాట్లాడుతున్న నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల

డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

గుట్ట అభివృద్ధికి కృషి : ప్రభుత్వ విప్ అయిలయ్య

యాదగిరిగుట్ట, జనవరి 10 : యాదగిరిగుట్ట అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని 12వ, 7వ వార్డుల్లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.35 లక్షలతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్లు బబ్బూరి మౌనిక, ముక్కర్ల మల్లేశ్, మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్ నర్సిరెడ్డికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

రామన్నపేట, జనవరి 10 : అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్న సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గుత్తా నర్సిరెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం పరామర్శించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన బోగారం గ్రామానికి చెందిన సుర్వి ఇస్తారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు గంగుల రాజిరెడ్డి, గంగుల కృష్ణారెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి ఉన్నారు.

రామన్నపేట : దవాఖానలో సర్పంచ్ నర్సిరెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఎల్ఓసీ అందజేత

వలిగొండ, జనవరి 10 : మండలంలోని అరూరు గ్రామానికి చెందిన బుర్ర రమేశ్ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.50లక్షల ఎల్ఓసీ మంజూరైంది. ఆ పత్రాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

14నుంచి బొందుగుల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

రాజాపేట, జనవరి 10 : మండలంలోని బొందుగుల బొగుడ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 14 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14న బోగి మండలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. 15న ఆలయం చుట్టూ ఎడ్ల బండ్ల ఊరేగింపు, 16న స్వామివారి కల్యాణం, సాయంత్రం రథోత్సవం, 17న చక్రతీర్థంతో ఉత్సవాలు పరిపూర్ణం అవుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

14న గోదాదేవి, రంగనాథుల కల్యాణం

భూదాన్ పోచంపల్లి, జనవరి 10 : మండలంలోని కనుముక్కుల గ్రామంలో గల పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 14న గోదాదేవి, రంగనాథుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ కర్త, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో నిర్వహించే కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

NOTICE

This is to inform that my clients namely 1. Samuel Suresh, S/o. Late P.Janardhan Rao, 2. P.Bharathi, W/o. Late Janardhan Rao, 3. P.Sudheer. S/o.Late Janardhan Rao, have filed Crl.P.No. 2292 of 2023. before Hon'ble High Court of Telangana. to quash the proceedings in C.C. No. 46 of 2022, on the file of Women Police Station, Bhongir. The same came up for hearing on 06.03.2023, and directed me to take personal service of notice to Smt.Panthagadda Prema Latha (Complainant), W/o. Panthagadda Samuel Suresh, R/o. Bibinagar, Nalgonda. In pursuance of the same. | addressed a letter to Smt. Panthagadda Prema Latha. informing the above developments. However the postal cover has got returned with endorsement that addressee left. When the same has been filed, the Hon'ble High Court has directed me to take substituted proof of service of notice. Accordingly the present notice is issued to Smt.Panthagadda Prema Latha, through print media.

Therefore, Smt.Pantagadda Premalatha, resident of the addresses shown below is hereby informed that the Crl. P.No. 2292 of 2023. filed by my clients will be listed for hearing on 23.01.2024, and you are hereby requested to appear either in a person or through an Advocate, duly instructed in this behalf, failing which the matter will be heard on merits and appropriate orders may be passed thereon.

ADDRESS: 1. Smt. P.Premalatha, W/o. Samuel Suresh, R/o. 3/243-11A, S.R.Estate, Phase X, Seethalakshmi Avenue, Ramapuram, Pondicherry, Chennai. 2. Panthagadda Premalatha, W/o. P.Samuel Suresh, Aged 36 years, R/o. H.No.6-21, Bibinagar, Brahmanapally Road, Rachakonda. Telangana.

Sd/- G.V.SHIVAJI, ADVOCATE
H.No. 1-7-139/41, S.R.K. Nagar, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-20.
Ph.No. 70139 52398
E-mail: shivaji.venkat09@gmail.com

పదిలో వంద శాతం ఫలితాల కోసం కృషి చేయాలి

- డీఈఓ నారాయణరెడ్డి

మోత్కూరులో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ నారాయణరెడ్డి

మోత్కూరు/ గుండాల, జనవరి 10 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ కే నారాయణరెడ్డి అన్నారు. మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మోత్కూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు మండలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే రెండు నెలలుగా పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు బాగా చదువుకునే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. గతేడాది పది ఫలితాలను అధిగమించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉదయం డీఈఓ నారాయణరెడ్డితోపాటు 10 ఉపాధ్యాయ బృందాలు మండలంలోని పలు గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులు ప్రార్థన సమయానికి హాజరవుతున్నారా.. లేదా? అనే విషయాలను పరిశీలించారు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. గుండాల ఆదర్శ పాఠశాల, కేజీబీవీలను డీఈఓ పరిశీలించారు. విద్యార్థులకు వసతులు, బోధనా విధానం, అభ్యాసన స్థాయి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకుని చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులకు ప్రత్యేక తరగతులపై శ్రద్ధ వహించాలన్నారు. ఎంఈఓ శ్రీధర్, కేజీబీవీ ఎస్ఓ విజయలక్ష్మి, సీఆర్‌పీలు లింగయ్య, వెంకటేశ్, ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, అరవిందరాయుడు, గిరివర్ధన్, రహీమున్నీసాబేగం, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : మల్లాపురంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ యాదగిరి

అక్రమ నిర్మాణంపై డీఎల్‌పీఓ విచారణ

యాదగిరిగుట్ట, జనవరి 10 : మండలంలోని మల్లాపురంలో అక్రమ నిర్మాణంపై వచ్చిన ఫిర్యాదుపై డీఎల్‌పీఓ యాదగిరి బుధవారం విచారణ చేపట్టారు. గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్య రైతువేదిక పేరుతో 20 గుంటల రెవెన్యూ నక్షబాటను కబ్జా చేసి, అక్రమంగా ఇంటిని నిర్మించాడని మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన డీఎల్‌పీఓ గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. సర్పంచ్‌తోపాటు ఫిర్యాదుదారుడి నుంచి లిఖితపూర్వక వివరణ తీసుకున్నట్లు తెలిపారు. నిధుల దుర్వినియోగంపై స్పష్టమైన ఆధారాలు లేవని.. వ్యవసాయం, విద్యుత్, రెవెన్యూ విభాగాల నుంచి వివరాలు సేకరించి కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని డీఎల్‌పీఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఊపేశ్, అధికారులు పాల్గొన్నారు.

నిరూపిస్తే పదవికి రాజీనామా : సర్పంచ్ వెంకటయ్య

తాను ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్లు, రైతు వేదిక పేరుతో బిల్లులు పెట్టి భవనం నిర్మించినట్లు ఆరోపణలను నిరూపిస్తే పదవికి రాజీనామా చేసి గ్రామానికి శాశ్వత సెలవు ప్రకటిస్తానని సర్పంచ్ కర్రె వెంకటయ్య అన్నారు. నిరాధారమైతే మాజీ సర్పంచ్ సత్యనారాయణ క్షమాపణ చెప్పి గ్రామంలో అడుగు పెట్టొద్దని సవాల్ చేశారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఆయన అనుచరులు కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. అసాంఘిక కార్యకలాపాలు, మద్యం వ్యాపారం చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. ప్రభుత్వ భూమి కబ్జా చేసినట్లు రుజువైతే ఏ చర్యలు తీసుకున్నా సిద్ధమేనని చెప్పారు. తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, త్వరలో సత్యనారాయణపై పరువు నష్టం దావా వేస్తానని సర్పంచ్ తెలిపారు.

బేటీ పడావోను సమర్థవంతంగా చేపట్టాలి

- జిల్లా సంక్షేమాధికారి అన్నపూర్ణ

భువనగిరి కలెక్టరేట్, జనవరి 10 : బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా సంక్షేమాధికారి జి.అన్నపూర్ణ అన్నారు. బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా, శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బేటీ జన్మోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులను జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు సత్కరించారు. బాలింతలకు, పుట్టిన ఆడబిడ్డలకు చీరెలు, ఫ్రాక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కవిత, సీడీపీఓ స్వరాజ్యం, సూపర్‌వైజర్లు కె.పద్మ, నర్మద, డీహెచ్ఈడబ్ల్యూ కో ఆర్డినేటర్ హర్ష, మహిళా సాధికారత కేంద్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు, ఆడ శిశువులకు బట్టలు పంపిణీ చేస్తున్న జిల్లా సంక్షేమాధికారి అన్నపూర్ణ, మహిళా సాధికారత బృందం సభ్యులు

అభ్యుదయ కవి బాలయ్య మృతి

రామన్నపేట, జనవరి 10 : కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన అభ్యుదయ కవి గోదాసు బాలయ్య బుధవారం మృతి చెందారు. ఆయన ప్రముఖ దిన, వార పత్రికలకు ఏజెంట్‌గా పనిచేస్తూ స్వయంగా సైకిల్‌పై తిరుగుతూ పత్రికలు పంచుతూ పేపర్ బాలయ్యగా పేరుపొందారు. బాలయ్య ప్రజా సమస్యలు, సమాజంలోని పోకడలపై విప్లవ భావాలతో కూడిన అనేక రచనలు చేసి అభ్యుదయ కవిగా పేరు సంపాదించుకున్నారు. రామన్నపేట అభివృద్ధి ఆకాంక్షకుడిగా దొరికిన ప్రతి వేదికపై సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారు. అహింసావాదిగా పనిచేస్తూ తన మార్కును చూపించారు. బాలయ్య మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, కవులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

ఎల్ఐసీ ఉద్యోగుల సమ్మె

చౌటుప్పల్, జనవరి 10 : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, కొత్తగా నియామకాలను చేపట్టాలని కోరుతూ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో లక్కారం ఎల్ఐసీ బ్రాంచీ కార్యాలయంలో బుధవారం వాక్ అవుట్ సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ కొత్త నియామకాలు లేకపోవడంతో పని భారం పెరుగుతున్నదన్నారు. వేతన సవరణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్ఐసీ ఉద్యోగులు దీక్షితులు, విజయ్‌కుమార్, షర్మిల, శ్రీనివాస్, చంద్రశేఖర్, శరత్‌బాబు, భాస్కర్ రాజు, ధనలక్ష్మి, అరుణ, హేమలత, శ్రీలక్ష్మి, రామకృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొన్న ఎల్ఐసీ ఉద్యోగులు

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్‌లో వేగం పెంచాలి

ఆలేరు రూరల్ : ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

- జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి

ఆలేరు రూరల్, జనవరి 10 : ప్రజాపాలన దరఖాస్తుల వివరాలను వేగవంతంగా ఆన్‌లైన్ చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి సూచించారు. ఆలేరు ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ సలీమ్ ఉన్నారు.

మండలంలో 6,500 దరఖాస్తులు ఆన్‌లైన్

గుండాల : మండల వ్యాప్తంగా 11,536 ప్రజాపాలన దరఖాస్తులు రాగా, బుధవారం నాటికి 6,500 అప్లికేషన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు మండల అధికారులు తెలిపారు. తాసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు పర్యవేక్షణలో అధికారులు బృందాలుగా ఏర్పడి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

మోత్కూరు : ఎంపీడీఓ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు చేస్తున్న అభయ హస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును ప్రత్యేకాధికారులు మాన్యనాయక్, యాదయ్య పరిశీలించారు. మండలంలోని 5,663 దరఖాస్తులను తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని సూచించారు.ంప్రసాద్, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

ఉద్యోగ అవకాశము

ప్రముఖ కంపెనీలో ఫుల్ టైం పార్ట్ టైం జాబ్స్ అవకాశం అర్హత 10th to డిగ్రీ & MBA. B.Tec. హౌస్ వైఫ్స్, ఎంప్లాయిస్ (ఎటువంటి ఫీజ్ లేదు) సంప్ర:6281817942.
NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	మిర్యాలగూడ : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	భోంగిర : 9182777196	రామన్నపేట : 9182777638